భీమ్‌గల్.. ప్రగతి ఫుల్..

అధ్వానమైన రోడ్లు.. రాత్రయితే చాలు దారులన్నీ చీకట్లే.. తాగునీటి కోసం ఇక్కట్లు.. సరైన వైద్య వసతులు లేక రోగుల బాధలు..దుర్గంధం వెదజల్లే రోడ్లు, మురికి కాలువలు.. ఇదీ మేజర్ గ్రామ పంచాయతీగా ఉన్నప్పటి భీమ్‌గల్ దుస్థితి. సమైక్య పాలనలో ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి కానీ.. భీమ్‌గల్‌వాసుల కష్టాలు తీరలేదు. తెలంగాణ ఏర్పాటు అనంతరం భీమ్‌గల్ ప్రజల సమస్యలు పరిష్కారమవుతూ వచ్చాయి. తొమ్మిదేండ్లలో అద్దంలా మెరిసే రోడ్లు వేశారు. తాగునీటి కష్టాలు తీరాయి. కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, వీధులన్నీ ఎల్‌ఈడీ లైట్లతో జిగేలుమనేలా తయారయ్యాయి. స్వరాష్ట్రంలో ఏర్పడిన తొలి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులతో భీమ్‌గల్‌వాసులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

- సుందర పట్టణంగా కొత్త మున్సిపాలిటీ
- రూ.కోట్లతో మౌలిక వసతులు, సౌకర్యాల కల్పన
- భీమ్‌గల్ మున్సిపల్ అభివృద్ధిలో మంత్రి వేముల మార్క్
- హర్షం వ్యక్తంచేస్తున్న పట్టణ ప్రజలు

అన్నివర్గాలకూ వైకుంఠధామాలు..

మనిషి చివరి మజిలీకి గతంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి రూ. కోటి90 లక్షల నిధులు మంజూరు చేయించారు. ఈ నిధులతో అన్ని మతాల వారికి సకల సౌకర్యాలతో ఆరు వైకుంఠధామాలను నిర్మించారు. ఆధునిక హంగులతో నిర్మించిన వైకుంఠధామాలు పార్కులను తలపిస్తున్నాయి. ఇదివరకు కొన్నింటిని ప్రారంభించుకోగా, మిగిలిన వాటి పనులు తుది దశకు చేరుకున్నాయి. పట్టణంలో సేకరించిన వ్యర్థాల నిర్వహణ కోసం రూ.50లక్షల నిధులతో ఎఫ్‌ఎస్‌టీపీ ఏర్పాటు చేశారు. వివిధ పనుల మీద పట్టణానికి వచ్చే వారి కోసం రూ.30లక్షల నిధులతో నాలుగు పబ్లిక్ టాయిలెట్లను నిర్మించారు.

రూ.26కోట్లతో డబుల్ రోడ్లు..

భీమ్‌గల్ పట్టణంలో రహదారుల నిర్మాణం, డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ కోసం రాష్ట్ర ప్రభుత్వం మొదట రూ.18కోట్లను మంజూరు చేసింది. దీంతో పనులు పూర్తికాగా, మంత్రి వేముల చొరవతో మరో రూ.8కోట్లను కేటాయింపి అదనంగా 1.5కిలోమీటర్ల మేర పనులను చేపట్టారు. దీంతో రాత్రిసమయంలో పట్టణంలోని రహదారులన్నీ వెలుగులు విరజిమ్ముతున్నాయి. పట్టణంలోని 12 వార్డుల్లో 2100ఎల్‌ఈడీ బల్బులను బిగించారు.

రూ.5.90కోట్లతో మినీ ట్యాంక్‌బండ్

పట్టణంలోని రాథం చెరువుపై రూ.5.90కోట్లతో మినీ ట్యాంక్ బండ్ నిర్మాణాన్ని చేపట్టారు. గతంలో పోసిపోయిన చెరువు కట్ట.. నేడు అందమైన రోడ్డు, సేద తీరేందుకు బెంచీలు, లైటింగ్‌తో సుందరంగా తయారైంది. ఇటీవల మినీ ట్యాంక్‌బండ్‌ను మంత్రి వేముల ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పట్టణ ప్రగతి, హరితహారం కార్యక్రమాలతో భీమ్‌గల్ మొత్తం హరితవనంగా మారింది. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఎనిమిది ట్రీ పార్కులను ఏర్పాటు చేశారు. పన్నెండు వార్డుల్లో వందల సంఖ్యలో మొక్కలను నాటి సంరక్షిస్తున్నారు. సెంట్రల్ నర్సరీ ఏర్పాటుతో పట్టణంలో కావాల్సిన మొక్కలను పెంచి అవసరమైన వారికి అందజేస్తున్నారు.



పరిశుభ్రంగా పట్టణం..

పట్టణం పరిశుభ్రంగా ఉండేందుకు పట్టణ ప్రగతి ద్వారా ప్రభుత్వం పెద్ద సంఖ్యలో నిధులు కేటాయించింది. చెత్త సేకరణకు గతంలో ఒక ట్రాక్టర్ మాత్రమే ఉండగా, పట్టణ ప్రగతిలో భాగంగా ఆటోలు, ట్రాక్టర్ల సంఖ్య ఎనిమిదికి చేరింది. దీంతో చెత్త సేకరణ సులభమైంది. ప్రజల సౌకర్యార్థం రూ.6కోట్లతో వెజ్-నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణం చేపడుతున్నది. పనులు చివరి దశకు చేరుకోగా, మార్కెట్ అందుబాటులోకి వస్తే ప్రజలకు కావాల్సిన కూరగాయలు, నాన్‌వెజ్ ఒకే చోట లభించనున్నది.

శరవేగంగా అభివృద్ధి..

పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మారిన తర్వాత భీమ్‌గల్ చాలా మారింది. మంత్రి ప్రశాంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో నిధులు మంజూరు చేయించడంతో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయి. ఇప్పటికే సెంట్రల్ లైటింగ్, నాలుగు వరుసల రోడ్డు, సీసీ రోడ్లు, డ్రైనేజ్, బీటీ రోడ్డ పనులు పూర్తయ్యాయి. 50 ఏండ్లలో జరగని అభివృద్ధి పురపాలికగా మారిన నాలుగేండ్లలోనే జరిగింది. సీఎం కేసీఆర్, మంత్రి వేముల సహకారం మరువలేనిది.

-కన్నె ప్రేమలతా సురేందర్, మున్సిపల్ చైర్‌పర్సన్, భీమ్‌గల్

ఇంటింటికీ మిషన్ భగీరథ నీళ్లు..

భీమ్‌గల్ పట్టణంలో ప్రధాన సమస్య తాగునీటి సరఫరా. సమైక్య పాలనలో ఏ కాలమైనా.. తాగునీటి కొరతే. అలాంటి సమస్యకు రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథతో చెక్ పెట్టింది. ఇంటింటికీ తాగునీరు అందించాలన్న సంకల్పంతో రూ.5.50కోట్లతో కుళాయిలను ఏర్పాటు చేసింది.

రూ.కోటితో అర్బన్ పార్కు..

పట్టణంలోని పాత పోలీస్ స్టేషన్‌లో అర్బన్ పార్కును ఏర్పాటు చేశారు. రూ.కోటి నిధులతో సుందరంగా తీర్చిదిద్దారు. పార్కులో వాకింగ్‌ట్రాక్ దాని చుట్టూ అందమైన మొక్కలు, యువతీయువకులు వ్యాయామం చేసేందుకు మినీజిమ్‌ను కూడా ఏర్పాటు చేశారు. దీంతో ఉదయం, సాయంత్రం ప్రజలు ఎక్కువ సంఖ్యలో పార్కును సందర్శిస్తూ ఆహ్లాద వాతావరణంలో గడుపుతున్నారు.

అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు రూ.229.64 కోట్లు

భీమ్‌గల్, అక్టోబర్ 18: భీమ్‌గల్ ఒకప్పుడు నిజామాబాద్ జిల్లాలో మేజర్ గ్రామ పంచాయతీ. సమస్యలతో సావాసం చేస్తున్న జీపీ. రోజురోజుకూ పెరుగుతున్న పట్టణ విస్తరణతో మౌలిక వసతుల కల్పన లేమి కొట్టొచ్చినట్టు ఉండేది. దీంతో స్థానిక ఎమ్మెల్యే అయిన రాష్ట్ర రోడ్లు, భవనాలు, గృహనిర్మాణ శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి.. భీమ్‌గల్ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించారు. జనాభా ఎక్కువగా ఉన్న భీమ్‌గల్‌ను మున్సిపాలిటీగా మారిస్తే నిధుల కొరత ఉండదనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారంతో పురపాలికగా ఏర్పాటు చేయించారు. దీంతో అప్పటి నుంచి భీమ్‌గల్ దశ మారింది. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా మౌలిక వసతుల కల్పనకు రూ.35కోట్ల నిధులను మంజూరు చేయించారు. వాటితో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, బీటీ రోడ్లు తదితర పనులను ప్రారంభించారు. ఆ పనులు 90శాతం పూర్తయ్యాయి.

సంక్షేమంలో టాప్..

రైతు బీమా ద్వారా ఒక్కో రైతుకు రూ.5లక్షల చొప్పున 24మందికి రూ.కోటి 20లక్షలు అందజేశారు. 1478 మంది రైతులకు రైతుబంధు ద్వారా రూ.12కోట్లను వారి ఖాతాల్లో జమ చేశారు. రూ.40లక్షలతో గొల్ల కుర్మలకు 23యూనిట్ల గొర్రెలను పంపిణీ చేశారు. 401 మందికి సీఎంఆర్ ఎఫ్ ద్వారా రూ.1.91కోట్ల చెక్కులను అందజేశారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వారా 677 మంది లబ్ధిదారులకు రూ.6.55 కోట్ల పంపిణీ చేశారు. 1365 మంది కి ఆసరా పింఛన్,1351 మందికి బీడీ పింఛన్‌లను ప్రతినెలా వారి అకౌంట్‌లో జమ చేస్తున్నారు. ప్రభుత్వ బడులను కార్పొరేట్ పాఠశాలలుగా తీర్చిదిద్దారు. రూ.96లక్షలతో బడులను బాగు చేశారు.

రూ.10.64కోట్లతో చెక్‌డ్యామ్‌లు..

పట్టణ శివారులో ఉన్న కప్పలవాగుపై రూ.10.64కోట్లతో రెండు చెక్‌డ్యాములను నిర్మించారు. దీంతో రైతులకు నీటి కష్టాలు తీరాయి. భూగర్భ జలమట్టం పెరగడంతో రైతులకు రెండు పంటలకు సరిపడా నీళ్లు అందుతున్నాయి. వాగులో సుమారు సంవత్సరం పొడవునా నీళ్లుంటున్నాయి.



రూ.35కోట్లతో వంద పడకల దవాఖాన..

ప్రజలకు న్యాయమైన వైద్యం ఉచితంగా అందించాలన్న సీఎం కేసీఆర్ ఆశయంతో భీమ్‌గల్‌కు వంద పడకల దవాఖానకు మంత్రి వేముల మంజూరు చేయించారు.రూ.35కోట్లతో చేపట్టిన పనులను ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావుతో కలిసి ప్రారంభించగా, పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. త్వరలోనే ప్రజలకు ఈ దవాఖాన అందుబాటులోకి రానున్నది. వంద పడకల దవాఖానలో డయాలసిస్ సెంటర్‌ను కూడా మంత్రి వేముల మంజూరు చేయించారు.



రూ.14.15కోట్లతో 288 డబుల్ ఇండ్లు..

గూడు లేని పేదలకు ఉచితంగా ఇండ్లు అందించాలన్న ఉద్దేశంతో డబుల్ బెడ్రూం పథకం కొనసాగుతున్నది. ఇందులో భాగంగా భీమ్‌గల్ పట్టణంలో రూ.14.15కోట్లతో 288 ఇండ్లను నిర్మించి లబ్ధిదారులకు అందజేశారు. ఇండ్ల నిర్మాణంతో పేదల సొంతింటి కల నెరవేరింది. ఇండ్లను నిర్మించడమే కాకుండా మౌలిక వసతులైన సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వాటర్ ట్యాంక్, వీధి దీపాలను ఏర్పాటు చేశారు.

అల్లరి

ALLARI

చెక్కకోండి

1. సౌర వ్యవస్థలో అత్యంత బరువైన గ్రహం ఏది?
2. భారతదేశంలో అతిపెద్ద పరిశ్రమ ఏది?
3. భారతరత్న పొందిన మొదటి భారతీయ మహిళ ఎవరు?

ఫ్రెండ్లీ

కింద ఇచ్చిన పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

Friendly

Ex : End

చెప్పండి చూద్దాం

కష్టాలు అనుభవించాక వచ్చే విజయాలు ఎంతో తృప్తినిస్తాయి.



- ఏపీజే అబ్దుల్ కలాం

ఓంగ్ ట్విస్టర్స్

Pad kid poured curd pulled cod.

ఉత్తమ విద్యార్థి

కథ

మాత్రమే ఉత్తమ విద్యార్థి పురస్కారానికి అర్హత సాధించాడు!'' అని ప్రకటించాడు. ''ఇద్దరూ హాజరైతే.. రాము ఒక్కడే ఎలా అర్హత సాధించాడు సార్?'' కుతూహలంగా అడిగారు టీచర్లంతా. ''నేను మూరుచేషంలో ఇద్దరినీ ప్రత్యక్షంగా పరిశీలించి ఈ నిర్ణయానికి వచ్చాను. మొదటగా వారంరోజులపాటు ఉదయంపూట తోట మాలి వేషంలో ప్రకృతి వనానికి వెళ్లాను. అక్కడ రాజు కాసేపు ఆటలు ఆడుకున్నాడు. రాము మాత్రం శ్రద్ధగా మొక్కలకు నీళ్లు పోశాడు. మధ్యాహ్నం వృద్ధురాలి వేషంలో వృద్ధాశ్రమానికి వెళ్లాను. అక్కడ భోజనాల మధ్యలో కూర్చున్నాను. రాజు పిచ్చాపాటి మాటలతో గడిపాడు. రాము మాత్రం వృద్ధులకు భోజనాలు పెడుతూ, వారితో ప్రేమగా మాట్లాడుతూ గడిపాడు. సాయంత్రం అటెండర్ వేషంలో గ్రంథాలయానికి వెళ్లాను. రాజు సినిమా పత్రికలు చూస్తూ గడిపాడు. రాము మాత్రం పిల్లలు గ్రంథాలు చదువుతూ సమయాన్ని సద్వినియోగం చేసుకున్నాడు. బట్టీ పట్టే మార్కులు తెచ్చుకోవడం తెలివితేటలకు, విలువలకు కొలమానం కాదు. వృద్ధుల పట్ల ప్రేమ, పర్యావరణంపై బాధ్యత, పుస్తకాల్లోని సమాచారాన్ని విజ్ఞానం కోసం ఉపయోగించుకోవాలనే ఉత్సుకత.. ప్రతి విద్యార్థికీ ఉండాలి. అవి రాములో స్పష్టంగానే ఉన్నాయని నేను ప్రత్యక్షంగా గమనించాను. కాబట్టి, ఈ ఏడాది రామును 'మన పాఠశాల ఉత్తమ విద్యార్థి'గా ప్రకటిస్తున్నాను'' అని మాధవరావు చిరునవ్వుతో చెప్పగానే.. ఉపాధ్యాయులంతా చప్పట్లు కొట్టారు.

- కయ్యూరు బాలసుబ్రమణ్యం

సమావేశం ఏర్పాటుచేశాడు. ''ఈ ఏడాది ఇద్దరు విద్యార్థులూ సమానంగా మార్కులు తెచ్చుకున్నారు. వారిలో ఎవరికి 'ఉత్తమ విద్యార్థి పురస్కారం' ఇవ్వాలనే విషయంపై ఒక నిర్ణయానికి వచ్చాను. అది ఏమిటంటే.. ఒక వారం రోజులు ఇద్దరు విద్యార్థులూ కూడా ఉదయం పల్లె ప్రకృతి వనంలో మొక్కలకు నీళ్లు పోయాలి. మధ్యాహ్నం వృద్ధాశ్రమంలో భోజన సేవలో పాల్గొనాలి. సాయంత్రం గ్రంథాలయాన్ని సందర్శించాలి. ఈ మూడు పనులూ క్రమం తప్పకుండా చేసిన వారిని 'ఉత్తమ విద్యార్థి'గా ఎంపిక చేద్దాం. ఈ విషయం వారి తల్లిదండ్రులకూ తెలియజేస్తాను!'' అన్నాడు. దానికి అందరూ ఏకీభవించారు. మాధవరావు ఈ విషయాన్ని రాజు, రాముతో పాటు వారి తల్లిదండ్రులకు తెలియచేశాడు. వారం గడిచింది. ఆ తర్వాత, ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటుచేశాడు మాధవరావు. ''మనం అనుకున్నట్టుగానే ఆ ఇద్దరు విద్యార్థులు మూడు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అయితే, రాము

కొత్తపేట ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థికి 'ఉత్తమ విద్యార్థి పురస్కారం' ఇవ్వడం ఆనవాయితీ. అయితే, ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో రాజు, రాము.. ఇద్దరికీ మొదటి మార్కులు సమానంగా వచ్చాయి. ఎవరికి 'ఉత్తమ విద్యార్థి పురస్కారం' ఇవ్వాలనేది ప్రధానోపాధ్యాయుడు మాధవరావుకు అర్థం కాలేదు. దాంతో ఉపాధ్యాయులతో

ఆ పదమేంటో?

కష్టాల్లోనూ నవ్వుతూ ఉండాలని చెప్పే పదమేంటో కనుక్కోండి

కనుక్కోండి

కింది బొమ్మ సరైన నీడ ఏదో కనుక్కోండి



విజిట్ స్పాట్

డి. శ్రీవర్ష
నంగునూర్

R E B A R L

జవాబులు : 1. బుగ్గలు, 2. కన్ను 3. బాంగిల్ : BANGLE

నానాఝూ

పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రానిన కవలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం. మా చిరునామా: zindagi@ntnews.com